# ఆఫీసులు

వేలమూరి ప్రసాదరావు



ఉదయం పదిగంటలు కావస్తోంది.

ఇంకా అక్టోబరు నెలా అయినా, ఇప్పుడిప్పుడే శీతాకాలం మొదలవటం వల్ల ఇంత పొద్దెక్కినా కూడా మహాదేవి చర్లలో కూడా ఇంకా వేడెక్కలేదు. టైపు మిషన్ కవర్ తీస్తూన్న సత్య నారాయణ 'ఈ వేళ అక్టోబర్ 24. ఈ వేళే 57 ఏళ్ళ క్రిందట లెనిన్ రష్యాలో సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించ టానికి సర్వసన్నాహాలూ చేసుకున్నాడు' అనుకున్నాడు తనలో తను. రష్యన్ విప్లవం అతని మనస్సులో ఎందుకు కదలాడిందో అతనికే తెలియదు.

మొన్న సాయంత్రం గుంటూరు వెళ్ళిన డెప్యూటీ తహసీల్దారు గారి జీపు అప్పుడే తాలూకా ఆఫీసు ముందు ఆగింది. డెప్యూటీ తహసీల్దారు గారు జీపు దిగి నేరుగా వారి ఆఫీసు గదిలోకి వెడిచారు.

హెడ్ గుమాస్తా టేబిల్ దగ్గిర తాపీగా కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడు తూన్న కేశవరావు అన్నాడు: ''పాపం,, తాసిల్దారుగారు ఇంటికి కూడా వెళ్ళ కుండా నేరుగా ఇక్కడికే వచ్చిన ట్లున్నారే?''

"ఆయన చాలా కరెక్ట్ మనిషండీ. మీకు తెలియందేమున్నది? పని ఉంటే ఆయనకు నిద్రాహారాలూ, ఇల్లూ వాకిలీ పట్టవు." హెడ్ గుమాస్తా వివరించాడు.

"అవును. చూస్తూనే ఉన్నాంగదా!" కేశవరావు నవ్వాడు. ఏదో అర్థం అయినట్లుగా హెడ్ గుమాస్తా కూడా నవ్వాడు. ఇంతలో జవాను ఫ్లాస్కుతో హెడ్‌గుమాస్తా దగ్గరకు వచ్చి, "మిమ్మల్ని రమ్మన్నారు, సార్" అన్నాడు.

"నువ్వెక్కడికి వెళుతున్నావు?" ఫ్లాస్కు చూసి గ్రహించినా హెడ్ గుమాస్తా ప్రశ్నించాడు. కేశవరావు తనలో తను నవ్వుకున్నాడు.

"హోటల్‌కి. కాఫీ తెమ్మన్నారు." జవాను సమాధానం చెప్పాడు.

"మూడు కప్పులు పట్టుకురా. నువ్వక్కడే తాగు." కేశవరావు రెండు రూపాయలు ఇచ్చాడు. జవాను వెళ్ళిపోయాడు.

"నేను వెళ్ళి వస్తా. ఎందుకో పిలుస్తున్నారు." హెడ్ గుమాస్తా లేచాడు.

"నేను ఇక్కడే ఉంటాను. ఇందాక చెప్పిన సంగతి మరిచిపోకండి. అవసరం అయితే పిలవండి." కేశవరావు అన్నాడు.

హెడ్ గుమాస్తా వెళ్ళాడు. కేశవరావు కుర్చీలో జార్లబడి తాపీగా ఇంకొక సిగరెట్టు వెలిగించుకొంటూ ఆలోచనలో మునిగిపోయాడు.

కేశవరావు అభ్యుదయవాది. నలభై ఏళ్ళు ఉంటాయి. స్వతంత్రం వచ్చిన తరవాత కాంగ్రెసులో చేరి దేశాభ్యుదయానికి పాటుపడుతూన్న వాళ్ళలో అతనొకడు. ప్రభుత్వానికీ, మహాదేవివర్గ ప్రజలకూ అతను మధ్యవర్తిలాంటివాడు. రక్షణ నిధులకు చందాలు వసూళ్ళు చెయ్యటంలో గానీ, ప్రభుత్వానికి ఋణ సేకరణ విషయాలలో తోడుపడటంలో గానీ అతనిది అందెవేసిన చెయ్యి. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్యనేగాక ప్రభుత్వాధికారులకూ, రాజకీయ నాయకులకూ మధ్యన కూడా అతను సేతువు లాంటివాడు. అతనికి దేశసేవ తప్ప వేరే వృత్తి లేదు. పెద్దగా చదువుకున్నవాడు కాకపోయినా చక్కగా మాట్లాడగలడు. అతని మాటలు వర్తకులు వింటారు. అధికారులు వింటారు. ప్రజలు వింటారు. అందరితోటీ నవ్వుతూ మాట్లాడగలడు కేశవరావు.

ఉద్యోగం అనేది ఏదీ లేకపోయినా, కేశవరావు ఎప్పుడూ పొందూరు ఖద్దరే కడతాడు. ఇస్త్రీ మడత నలగనివ్వడు. వాళ్ళ ఇల్లు సుఖంగానే గడుస్తుంది. 'ఎలా గడుస్తుందీ' అనే విషయం ఎవరికీ తెలియదు. కిట్టని వాళ్ళు అనేకం అంటారు. అవన్నీ మనం పట్టించుకోదగ్గవి కావు.

లోపలినుంచి హెడ్ గుమాస్తా తిరిగి వస్తూనే కేశవరావుతో — "మళ్ళా మీకు పని పడింది" అన్నాడు. సమాధానంగా కేశవరావు చిరునవ్వు నవ్వాడు. హెడ్ గుమాస్తా వివరించాడు. "నిన్న కలెక్టరు గారు మన సబ్-తాలూకాకు లక్ష లాటరీ టిక్కెట్లు 'ఎలాటు' చేశారు. ఈ నెల 27 వ తేదీ నాడే డ్రా. ఈ లోపునే వాటిని అమ్మాలి. ఇందులో సగమైనా అమ్మగలమా అని తాసిల్దారుగారు ఆందోళన పడుతున్నారు."

"ఈ వేళ ఇంకా 24 వ తేదీయేగా! ఒక్క లక్ష టిక్కెట్లు అమ్మలేకపోతారా ఏమిటి?" కేశవరావు నమ్మలేనట్లుగా అన్నాడు.

"మీరు అమ్ముతామంటే ..." హెడ్ గుమాస్తా పళ్ళు నమిలాడు.

"వారు అన్నారా?" కేశవరావు సూటిగా ప్రశ్నించాడు.

"అవును. మిమ్మల్ని పిలిపించమన్నారు." హెడ్ గుమాస్తా చెప్పాడు.

"సరే, వెళదాం పదండి." కేశవరావు లేచాడు.

ఇద్దరూ తహసీల్దారుగారి గదిలోకి వెళ్ళారు. తాసిల్దారుగారు దిన పత్రికను దీక్షగా చదువుతున్నారు. హెడ్ గుమాస్తా వినయంగా పక్కన కుర్చీకి ఆనుకుని నిలుచున్నాడు. కేశవరావు ఠీవిగా ఎదురుగా ఉన్న కుర్చీమీద చెయ్యి వేసి నిలుచుని, "నమస్కారం, సార్" అన్నాడు.

హెడ్ గుమాస్తా — "సార్. ఇరుగో కేశవరావుగారు. ఏదో పనిమీద ఇక్కడికే వస్తే తీసుకువచ్చాను" అన్నాడు. తాసీల్దారు కేశవరావువంక చూసి, "కూర్చోండి" అన్నారు.

ఇంతలో జవాను కాఫీ తీసుకుని వచ్చి మూడు గ్లాసుల్లో పోసి ముగ్గురి ముందూ పెట్టి, "అయ్యా! ఎవరో కాలేజీ కుర్రాళ్ళట. సర్టిఫికెట్సేవో కావాలంట. బయట నించున్నారు. రమ్మంటారా?" అని తాసీల్దారు గారిని అడిగాడు.

"ఇప్పుడు కాదు. అర్జంటు ఫైలు చూస్తున్నా. రేపొద్దున రమ్మను. ఇంకెవర్నీ కూడా రానివ్వకు." జవానుకు ఆదేశం ఇచ్చారు తాసిల్దారుగారు. జవాను వెళ్ళిపోయాడు. రెండు గుక్కలు కాఫీ తాగి తాసిల్దారుగారు మొదలుపెట్టారు.

"మన సబ్-తాలూకాకు లక్ష లాటరీ టిక్కెట్లు 'ఎలాటు' చేశారు కలెక్టరు గారు."

కేశవరావు మాట్లాడలేదు.

"డ్రా ఇరవై ఏడునే. ఈ లోపున అవి అమ్మాలి." తాసిల్దారుగారే మళ్ళీ అన్నారు.

"అవునుకోండి. కాని ... మన రాష్ట్రం లాటరీ టిక్కెట్లంటే ..." కేశవరావు పళ్ళు నమిలాడు.

"లక్ష టిక్కెట్లూ అమ్మించాలి. కావాలంటే ఈ రెండు రోజులూ మా హెడ్ గుమాస్తా గారు మీకు సహాయం చేస్తారు." కేశవరావుతో అని వెంటనే - "జీపు తీసుకుని మీరుకూడా కేశవరావు గారి వెంట వెళ్ళండి" అని హెడ్ గుమాస్తాను ఆదేశించారు.

"అలాగే, సార్." వినయంగా అన్నాడు హెడ్ గుమాస్తా.

"ప్రతి వందకూ 25 శాతం కమీషన్. మిమ్మల్ని ఏజెంటుగా వేస్తున్నాను. ఆర్డర్స్ తీసుకుని వెళ్ళండి." చిరునవ్వుతో అన్నారు తాసిల్దారుగారు.

"సరే. ఇంక ఈ ప్రయత్నం మీదే ఉంటాను." గంభీరంగా లేచాడు కేశవరావు.

మళ్ళా వచ్చి హెడ్ గుమాస్తా, కేశవరావూ హెడ్ గుమాస్తా టేబిలు దగ్గర కూర్చున్నారు. కేశవరావును లాటరీ టిక్కెట్ల ఏజెంటుగా అపాయింటు చేస్తూ ఆర్డర్సు వ్రాయబోతూ, "ఆర్డర్సు వ్రాస్తున్నాను" అన్నాడు హెడ్‌గుమాస్తా.

"ఆర్డర్లెందుకయ్యా? మళ్ళీ ఎంత కమీషన్ వచ్చిందో, దాని మీద ఎంత ఇన్‌కమ్‌టాక్సు కట్టాలో లెక్కలు చూపించాలి. తాసిల్దారు గారి పేరుమీద నేను లక్ష లాటరీ టిక్కెట్లు అమ్ముడుపోతా ఏమిటి?" కేశవరావు అన్నాడు.

"అలా అంటే ఎలా?" సందేహంగా అడిగాడు హెడ్ గుమాస్తా.

"దానిదేముంది? లక్ష లాటరీ టిక్కెట్లంటే వందేసి టిక్కెట్లున్న వెయ్యి పుస్తకాలు. వెయ్యి మందికి ఒక్కొక్క వంద చొప్పున అమ్మితే సరిపోలా? వంద టిక్కెట్లు తీసుకున్నవాళ్ళకి పాతిక



రూపాయలు కమీషన్ ఇస్తే సరిపోదా? మధ్యలో ఆ కమీషన్ గొడవలూ, చాత కోతలూ మనకెందుకు?" కేశవరావు [illegible]ంతంగా ఉన్నాడు.

ఒక్క నిమిషం ఆలోచించాడు హెడ్ గుమాస్తా. అప్పటికి అతనికి కేశవరావు నిస్వార్థ ప్రవృత్తి అర్థమైంది. "మీరు [illegible] పనిచేస్తున్నారండీ" అని మెచ్చుకోలుగా కేశవరావుతో అన కుండా ఉండలేకపోయాడతను.

సమాధానంగా చిరునవ్వు నవ్వాడు కేశవరావు. అతను ప్రశంసలకు అతీతుడు.

తరవాత ఇద్దరూ తెల్ల కాగితం తీసుకుని ఎవరెవరికి ఎ. టిక్కెట్లు అమ్మాలో వివరాలు వ్రాసుకున్నారు.

"ఇంత త్వరలోనే ఇన్ని టిక్కెట్లెట్లా ఎలా అమ్మగలిగారు?" ప్రశంసాత్మకంగా కేశవరావుతో అన్నారు తాసిల్దారు గారు.

"ఏముందండీ! వ్యాపారస్థుల దగ్గర కెళ్ళాం. లాటరీ టిక్కెట్లు తహసీలు దారుగారు అమ్మమన్నా రంటే పోటీలు పడి తీసుకున్నారు. పైగా 25% కమీషన్ కూడా ఇస్తామన్నామయ్యె. కానీ, వాళ్ళు కమీషన్ వద్దన్నా రనుకోండి. వస్తే అయిదు లక్షలు మొదటి బహుమతీ వస్తుందయ్యె. చేదు మేకాదా ఏమిటి?" కేశవరావు టిక్కెట్లు ఎలా అమ్మడు పోయిందీ వివరించాడు.

"ఏదైనా మీరు పూనుకోవటం

| | | |
|---|---|---|
| 1. | మహాదేవి చర్ల ఎరువుల కొట్లు: 22. కొట్టుకు 5 వంతున | = 22; 5 = 110 పుస్తకాలు |
| 2. | సబ్—తాలూకాలో మిగిలిన ఎరువుల కొట్లు: 46. కొట్టుకు 5 వంతున | = 46×5 = 230 పుస్తకాలు |
| 3. | బియ్యం మిల్లులు (మహాదేవిచర్ల): 18 మిల్లుకు 5 వంతున | = 18×5 = 90 పుస్తకాలు |
| 4. | సబ్-తాలూకా బియ్యం మిల్లులు: 30 మిల్లుకు 5 వంతున | = 30×5 = 150 పుస్తకాలు |
| 5. | పంచదార సబ్—డీలర్లకూ, మెయిన్ డీలరుకూ | = 100×2 = 200 పుస్తకాలు |
| 6. | సారాయి కొట్లకు | = 120×1 = 1[illegible] పుస్తకాలు |
| 7. | కిరాణా కొట్లకు | = 100×1 = 1[illegible] పుస్తకాలు |
| | మొత్తం | = 1000 పుస్తకాలు |

రెండుమూడుసార్లు కొట్టివేతలూ మార్పులూ అయ్యాక ఈ పట్టిక తయారైంది. ఇది తయారయ్యే టప్పటికి బయట జీపు బయలుదేరిన చప్పుడైంది.

"అంతా సరిపోయింది. భోజనంచేసి ఒక్క కునుకు తీసి బయలుదేరుదాం." కేశవరావు లేచాడు. "నేనూ ఇంటికి వెళతాను." హెడ్ గుమాస్తా కూడా లేచాడు.

"బయట కిరసనాయిలు పెర్మిట్ల కోసం జనం నిలబడ్డారు, సార్" అంటూ లోపలికి వచ్చాడు జవాను.

"తరవాత రమ్మని చెప్పు. ఇప్పుడు అవసరమైన పని ఉంది." హెడ్గుమాస్తా చెప్పాడు. పూాను నవ్వుకుంటూ వెళ్ళి పోయాడు.

* * *

26 వ తేదీ సాయంత్రానికి కేశవ రావూ, హెడ్ గుమాస్తా కలిసి వెయ్యి పుస్తకాలూ అమ్మి, కమీషన్ పోగా మిగిలిన 75,000 రూపాయలూ తాసిల్దారు గారికి అప్పచెప్పారు.

వల్లనే పని పూర్తయింది.' తాసిల్దారు గారు కేశవరావుని మెచ్చుకున్నారు.

"నాదేముందండీ! అంతా మీకున్న పలుకుబడీ, వ్యాపారస్థులకు మీమీదున్న అభిమానమూ." కేశవరావు తాసిల్దారు గారికి ఆయన గొప్పతనాన్ని ఆయనకే వివరించాడు.

మళ్ళీ జవాను మూడు కప్పుల కాఫీ ఇచ్చాడు. కాఫీ త్రాగి, "వెళ్ళివస్తానండీ" అని వినయంగా సెలవు తీసుకున్నాడు కేశవరావు.

* * *

నాలుగు రోజుల తరవాత మహాదేవి చర్లలో కొంతమందికి కొన్ని విషయాలు అర్థంకాక ఆశ్చర్యపోయారు.

తన పాత చీర మడతలో ఎనిమిదివేల రూపాయల కొత్త నోట్ల కట్టలు ఎలా వచ్చాయో కేశవరావు భార్యకు అర్థం కాలేదు.

నెల రోజుల క్రితం హైదరాబాదు షరాబు కొట్లో తను చూసి ముచ్చట పడిన ఎనిమిదివేల రూపాయల వజ్రాల



ఆశ్చర్యం

ఫొటో—కె. వి. వాసుదేవన్ (చిత్తూరు)

నెక్లేసు తన నగల పెట్టెలోకి ఎప్పుడు వచ్చి చేరిందో తహసిల్దారుగారి భార్యకు అర్థంకాలేదు.

లక్ష లాటరీ టిక్కెట్లు రెండు రోజులలో ఎలా అమ్ముడు పోయాయో ముక్కుకు సూటిగా పోయే డైపిస్టు సత్యనారాయణకు అర్థంకాలేదు.

తన స్వంత అకౌంటులోకి మూడు వేల రూపాయలు నిన్న ఎట్లా జమ పడిందో హెడ్ గుమాస్తా భార్య కామాక్షమ్మకు అర్థంకాలేదు.

నిన్ననే అమ్మటం మొదలు పెట్టిన పంచదార ఈ వేళే ఎట్లా అయిపో యిందో మహాదేవిచర్ల రేషన్ కార్డుల వాళ్ళకి అర్థంకాలేదు.

నాలుగు రోజుల్లో కిరాణా కొట్లలో ప్రతి వస్తువుకీ కిలోగ్రాముకి పావలా ఎలా పెరిగిందో సామాన్లు కొనుక్కుం టున్న సామాన్యుల కెవరికీ అర్థం కాలేదు.

కానీ, కొంతమందికి కలిగిన ఆశ్చర్యం సంతోషంతో కూడినది.' మరికొంత మందికి ఆశ్చర్యం వేదనతోనూ, అసహాయత తోనూ కూడినది.

మహాత్ములకూ, కార్యసాధకులకూ, కర్తవ్య పరాయణులకూ ఆశ్చర్యాలూ, అర్థంకాకపోవటాలూ, సంతోషాలూ, దుఃఖాలూ ఉండవు. వారు కర్తవ్య పరాయణులు. ద్వంద్వాతీతులు. తహసీల్దారు గారికీ, కేశవరావుకూ, హెడ్ గుమాస్తాకూ ప్రపంచంలో పెద్ద మార్పేమీ కనిపించలేదు. వాళ్ళకు అర్థం కాని సమస్య లేమీ లేవు. వాళ్ళు అతీతులు. ★